COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: 29 మార్చి, 2018.

# కామ్రేడ్ భీమిరెడ్డి సాంబిరెడ్డి మృతికి సంతాపం

సిపిఐ(యం) గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ భీమిరెడ్డి సాంబిరెడ్డి (87) ఈరోజు ఉదయం కాజ గ్రామంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నది.

సాంబిరెడ్డి గారు గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులుగా, మంగళగిరి డివిజన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. మంగళగిరి డివిజన్, కాజ గ్రామంలో పార్టీ నిర్మాణానికి, గ్రామాభివృద్ధికి కామ్రేడ్ సింహాద్రి శివారెడ్డితో కలిసి ఆయన విలువైన సేవలందించారు. రైతాంగ సమస్యలపైన, ఇతర ప్రజా సమస్యలపైన నిరంతరం కృషి చేశారు. ఆయన స్ఫూర్తితోనే కుటుంబ సభ్యులు, వారసులు సిపిఐ(యం)లో కొనసాగుతున్నారు.

సాంబిరెడ్డి మృతిపట్ల సిపిఐ(యం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు ప్రగాఢ సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

(జె. ప్రభాకర్)
ఆఫీసు కార్యదర్శి